
ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
ఉమ్మడి ఖమ్మం జిల్లా
సోమవారం 17 ఆగష్టు 2026 పేజీలు : 10



## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే తాటి



2 లో..

**విజన్ ఆంధ్ర న్యూస్ ఆగస్టు 16 ములకలపల్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామంలో భద్రాచలం పద్మావతి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద, సామాన్య ప్రజలకు నాణ్యమైన

## పాల్వంచలో తూనికల్లో మాయాజాలం

◆ వ్యాపారులపై అధికారుల కొరడా



2 లో..

**పాల్వంచ ప్రతినిధి ఆగస్టు 16(విజన్ ఆంధ్ర) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో వినియోగదారులను తక్కువ తూకాలతో మోసం చేస్తున్న వ్యాపారులపై తూనికలు, కొలతల శాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. పట్టణంలోని చికెన్ సెంటర్లు, చేపల విక్రయ కేంద్రాల్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో వినియోగిస్తున్న తూనికల కాటాలను అధికారులు పరిశీలించారు. కొన్ని కేంద్రాల్లో తూకం కాటాల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించారు. అసలు బరువు ఒకటిగా ఉండగా, తూనికల ద్వారా చూపించే బరువును మార్చి వినియోగదారులను మోసం చేస్తున్న వ్యవహారం అధికారుల తనిఖీల్లో వెలుగుచూసింది.

## చర్ల ఉత్తమ అధికారులుగా ఎంపీడీవో, తహసీల్దారు





చర్ల, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలానికి చెందిన ఇద్దరు ప్రతిష్టాత్మక అధికారులకు అరుదైన గౌరవం దక్కింది, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ తమ విధుల్లో అంకితభావం కనబరుస్తున్న వారి ప్రతిభను గుర్తించి ఉన్నతాధికారులు పురస్కారాలతో సత్కరించారు. కొత్తగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి చెందిన చర్ల తహసీల్దార్ శ్రీనివాస్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును ఘనంగా అందుకున్నారు, విధి నిర్వహణలో ఆయన చూపిన ప్రతిభకు ఈ పురస్కారం దక్కింది. అలాగే, 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భద్రాచలం సబ్-కలెక్టర్ మృనాల్ శ్రేష్ట చేతుల మీదుగా చర్ల మండలానికి చెందిన ఎంపీడీవో కనపర్తి ఈదయ్య ఉత్తమ ఎంపీడీవో' అవార్డును అందుకున్నారు, ఎంతో సహృదయులు, శాంతస్వభావులు, అందరితో ఆప్యాయంగా మెరిగే తమ అభిమాన మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కనపర్తి ఈదయ్య ఈ పురస్కారాన్ని అందుకోవడం పట్ల స్థానికులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రక్షకులుగా మారిన జవాన్లు

◆ అనారోగ్యంతో బాధపడుతున్న గిరిజనుడిని భుజాలపై మోసుకెళ్లి ఆసుపత్రికి చేర్చిన డీఆర్జీ జవాన్లు



**చర్ల, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర):** చర్ల సరిహద్దు రాష్ట్రమైన చత్తీస్గఢ్ లోని సుక్మ జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ విధుల్లో భాగంగా భీమాపురం ప్రాంతంలో ఉన్న డీఆర్జీ జవాన్లు అనారోగ్యంతో బాధపడుతున్న ఒక గిరిజన గ్రామీణుడి పాలిట దేవదూతలా నిలిచారు, తీవ్ర అస్వస్థతకు గురైన ఆ గ్రామస్తుడిని అటవీ మార్గం గుండా భుజాలపై మోసుకుంటూ కాలినడకన బయలుదేరారు, భీమాపురం నుండి రాయ్‌గూడమ్‌లోని సీఆర్పీఎఫ్ ఆసుపత్రికి ఆ రోగిని సురక్షితంగా చేర్చారు, రాయ్‌గూడమ్ ఆసుపత్రిలో ఆ గిరిజన గ్రామీణుడికి వైద్య చికిత్స అందించారు, ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నట్లు సమాచారం, ఈ ఘటన అత్యంత మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతంగా గుర్తింపు పొందిన భీమాపురం పరిధిలో చోటుచేసుకుంది.

# విద్యుత్ ప్రైవేట్‌ను ఆపాలి

◆ టీజీయుఈఈయు - సీఐటీయూ ఖమ్మం జిల్లా జనరల్ బాడీ డిమాండ్

◆ సమస్యల సాధనకై 18న కరీంనగర్ సభను జయప్రదం చేయాలి

**ఖమ్మం ఖమ్మం అర్బన్ ఆగష్టు 16 (విజన్ ఆంధ్ర )** ఆర్టిజన్ అన్ మేన్‌పేసు రేటు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. పిఆర్‌సి అమలు చేయాలి. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని అందుకు ఉద్యోగులు కార్మికులు ముందుకు కావాలని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సభ్య సమావేశం కోరారు ప్రజలకు రైతులకు ఉద్యోగులకు



నష్టదాయకమైన ప్రైవేటీకరణను ఎదుర్కోవడానికి సిద్ధపడాలనీ అందుకు ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని సభ చెలియపరిచినది డి ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు పాల్గొని రాబోయే రోజులలో అన్ని రంగాలలో కార్మికులను కలుపుకొని లేబర్ చట్టాలను ఎదుర్కోవడానికి ఐక్య ఉద్యమాలు దేశవ్యాప్త ఆందోళనలకు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమానికి సిద్ధం కావాలని అన్నారు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్ జిల్లా కార్యదర్శి కె నాగేశ్వరరావు టౌన్ డివిజన్ అధ్యక్షులు కె.లాలయ్య కార్యదర్శి కె సుధాకర్ రూరల్ డివిజన్ కార్యదర్శి సీతయ్య మదిర డివిజన్ అధ్యక్షులు కృష్ణమూర్తి కార్యదర్శి బి.రాజేశ్ వైరా డివిజన్ అధ్యక్షులు అఖిశెట్టి వెంకటేశ్వర్లు మీటర్ ఎంఆర్ టి డివిజన్ అధ్యక్షులు బి శ్రీనివాస్ కార్యదర్శి జ్యోతి బిల్లు కలెక్టర్ల జిల్లా అధ్యక్షులు గుండాల గురునాథం మీటర్ రీడర్ల అధ్యక్షులు వీరయ్య పుల్లయ్య మహేష్ ఆర్టిజన్ నాయకులు శ్రీకాంత్ సంధ్య రాణి మహిళా ప్రతినిధి రాధ సత్య జిల్లా నాయకులు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

# అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి వేడుక



## - నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు

చర్ల , ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని ఉప్పరగూడెం 63వ బూత్ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశ మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షులు నూప రమేష్ అధ్యక్షత వహించగా, నాయకులు మరియు కార్యకర్తలు వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రలో వాజపేయి అజాతశత్రువుగా మరియు మహో న్నత నాయకుడిగా చిరస్థాయిగా నిలిచారని కొని యాడారు, దేశ ప్రధానిగా ఆయన చేపట్టిన సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధి, పోఖ్రాన్ అణుపరీక్షల ద్వారా భారతదేశ సార్వభౌమాధికారాన్ని ప్రపంచానికి చాటి చెప్పడంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బి. సందీప్, కార్యదర్శి ముత్తవరపు శ్రీనివాసచారి, విశ్వనాథ్, యువ మోర్చా ప్రతినిధి పి. వినయ్, బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన పి. సౌజన్య, మచ్చ వేణు, కల్లూరి సిద్ధార్థ, సంపత్ తో పాటు వివిధ విభాగాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాల మహానాడు మండల అధ్యక్షుడిగా జినుగు దాసు ఏకగ్రీవ ఎన్నిక

## - మాల కుటుంబ సభ్యుల ఐక్యతే లక్ష్యం అల్లాడి పాలు రాజు



**బూర్గంపాడు ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర).** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌలు రాజు, అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా జినుగు దాసు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఎర్రమల్ల రాములు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌలు రాజు నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బూర్గంపాడు మండలం మాల మహానాడు అధ్యక్షుడిగా ఎన్నికైన జినుగు దాసు, మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన మండల అధ్యక్ష పదవికి పూర్తిగా నియమ నిబంధనలతో మాల మహానాడు లో ఉన్న ఉన్నత నాయకులు ఆదేశాలతో పనిచేస్తానని తెలిపారు. మాల కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా సమస్య ఎదురైతే వారి సమస్య పరిష్కారానికి ముందుండి కృషి చేస్తానని ఒకే కుటుంబ సభ్యులుగా అందరం కలిసి కట్టుగా ముందుకు వెళదామని అన్నారు. తనను మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న జాతీయ అధ్యక్షులు ఎర్రమల్ల రాములు, జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌలు రాజుకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌలు రాజు మాట్లాడుతూ ఉమ్మడి భద్రాద్రి–ఖమ్మం జిల్లాలోని పాత కమిటీలను రద్దు చేసినట్లు తెలిపారు. భద్రాద్రి జిల్లాలో ముందుగా మండల అధ్యక్షుల నియామకాలను పూర్తి చేస్తున్నామని, త్వరలో గ్రామ, పట్టణ కమిటీలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.మాల కుటుంబ సభ్యులందరూ ఐక్యంగా కలిసిమెలిసి ఉండాలని, సంఘం వేసే ప్రతి అడుగు ఆదర్శంగా నిలిచేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి సంఘం తరఫున అండగా నిలిచి, ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకువస్తూ, అందరినీ కలుపుకొని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.జినుగు దాసు, మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌలు రాజు, పినపాక కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొట్టే అనిల్ కుమార్, సారపాక పదో వార్డు సభ్యులు పాటి అశోక్, తదితరులు ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు సభ్యులు, పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే తాటి

(మొదటి పేజీ తరువాయి..)

వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డా. మండవ తేజస్విని మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలను పరిశీలించి వైద్య సలహాలు అందించగా, డా. సాయి కుమార్ కంచెటి చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నిపుణులైన వైద్యులను అందుబాటులోకి తీసుకువచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు, సలహాలు అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, హాస్పిటల్ నిర్వాహకులు తాటి వెంకటేశ్వర్లను ఘనంగా సన్మానించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న నేపథ్యంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని తాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది, స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి జితేందర్ రెడ్డి,మా

# పాల్వంచలో తూనికల్లో మాయాజాలం

(మొదటి పేజీ తరువాయి..)

వినియోగదారుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని తక్కువ తూకాలు వేసి దోచుకోవడం ఏమాత్రం సహించబోమని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా తూనికలను వినియోగించిన వ్యాపారులపై జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఇకపై తూనికల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. వినియోగదారులు కూడా కొనుగోలు సమయంలో తూకాన్ని పరిశీలించాలని, అనుమానం కలిగితే వెంటనే సంబంధిత తూనికలు, కొలతల శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# కుర్నపల్లిలో గిరిజనులకు దోమతెరల పంపిణీ

## - గిరిజనుల ఆరోగ్యమే లక్ష్యంగా లైన్స్ క్లబ్ ముందు చూపు






**చర్ల, ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర):** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చర్ల మండలంలోని కుర్నపల్లి పంచాయతీ పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు, గ్రామంలోని ఆదివాసి గిరిజన కుటుంబాలకు సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ముప్పై ఐదు దోమతెరలను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపతి, ఉప సర్పంచ్ శీను, గ్రామ పటేల్ సత్యనారాయణ తదితర గ్రామ పెద్దలు ముఖ్య అతిథులుగా విచ్చేసి దోమతెరలను గిరిజనులకు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాకాలంలో దోమల ద్వారా ప్రబలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గిరిజనుల ఆరోగ్యం కోసం లైన్స్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఆవుల శివప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, ఆరోగ్య రక్షణకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు, కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు మురళీధర్ రెడ్డి, శ్రీకర్, తేగడ రాము, కుసుమాకర్, వంశీ, హరికృష్ణ, శామ్యూల్ రాజు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్దే ప్రధాన లక్ష్యం

- సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్
- కాంగ్రెస్ నేత మల్లెల నాగేశ్వరరావు



**కారేపల్లి,ఆగస్టు16(విజన్ ఆంధ్ర)** గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుందని పేరుపల్లి గ్రామ సర్పంచ్ బానోత్ పద్మావతి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావులు అన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రాంసహాయం రఘురాం రెడ్డి ఎంపీ నిధుల నుండి రూ.4.50 లక్షల మంజూరుతో పేరుపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల నాగేశ్వర్‌రావు ప్రత్యేక చొరవతో ఈ సీసీ రోడ్డు మంజూరు కాగా,పేరుపల్లి గ్రామంలోని తెల్లగొర్ల పిచ్చయ్య ఇంటి నుండి చింతిరాల సుశీలమ్మ ఇంటి వరకు నిర్మించనున్న రోడ్డుకు గ్రామ సర్పంచ్ బాణోత్ పద్మావతి చేతుల మీదుగా పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పద్మావతి కాంగ్రెస్ సీనియర్ నేత మల్లెల నాగేశ్వరరావులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో మౌలిక వసతుల కల్పనకు పాలకవర్గం పనిచేస్తుందని తెలిపారు. పంచాయతీలో అంతర్ రహదారులకు సీసీ నిర్మాణాలు పూర్తయ్యేలా కృషి చేస్తామన్నారు నిధులు మంజూరు చేసిన ఎంపీకి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీలో బ్లీచింగ్ పౌడర్ దోమల నివారణ మందులు స్ప్రే చేసినట్లు తెలిపారు.మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,సొసైటీ డైరెక్టర్ ఎంశ్రీనివాసరావు,వార్డు మెంబర్ బాణోత్ వీరభద్రు,పులకానిసత్తిరెడ్డి,మేడ.వెంకన్న,మాజీ గుడి చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు, బుడిగ.సత్యనారాయణ,తెల్లగొర్ల పిచ్చయ్య, బండారు రామకోటి,బండారు శ్రీనివాసరావు, కాలపాక, వెంకటేశ్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బండారు మురళి, తెల్లగొర్ల భద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఖమ్మం మాలల గర్జన జయప్రదం చేయండి

- తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర నాయకులు నరమళ్ళ



**ఖమ్మం అర్బన్ ఆగష్టు 16 (విజన్ ఆంధ్ర) :** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి అంధకారంలో పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి దళిత కులాల మధ్యన స్విచ్చు పెడుతూ విడదీసి పరిపాలిస్తూరాజ్యాంగంలో లేని విధంగాఎస్సీ వర్గీకరణ పేరుతో దళితులను విడదీసి పరిపాలిస్తున్న ఈ కాంగ్రెస్ పార్టీకి తొందరలోనే ప్రజలు రాజకీయ బోంధ పెట్టి బుద్ధి చెప్పడం ఖాయం రేపు 17వ తారీకు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఖమ్మం కలెక్టరేట్ వద్దమాల జాతి బిడ్డల మహాధర్నా కలెక్టరేట్ ముట్టడి.ప్రతి ఒక్క మాల బిడ్డ మాల జాతి కోసం రేపటి భావితరాల భవిష్యత్తు కోసం మాల మాదిగల మధ్య ఎస్సీ వర్గీకరణ వద్దు ఎస్సీ రిజర్వేషన్ 24% పెంచడమే ధ్యేయంగా పోరాడుదాం. ప్రతి ఒక్క మాల బిడ్డ ఈ కార్యక్రమంలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు

# నిరుపేదలకు సహాయం





**మధిర టౌన్ ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర) :** ఆదివారం ఉదయం మధిర పట్నం లో స్థానిక అజాద్ రోడ్డు లో ప్రముఖ సామాజిక సేవకులు (మధిర ఆశ మిత్ర) లంకా కొండయ్య బృందం నిర్వహి స్తున్న మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టలు కేంద్రం మరియు హెల్పింగ్ హోమ్ ద్వారా నిరుపేదలుకు సహాయం ప్రతి ఆదివారం కోన సాగుతున్న విషయం తెలిసిందే.. ఇందులో భాగంగా పలువురు దాతలు బట్టలు వితరణ చేసినారు అందులో ప్రముఖ పాత్రికేయులు. సాయి బాలాజీ ఫై ర్ వర్క్స్ ప్రో ప్రటర్ దోసపాటి విజయ్ కుమార్ తన ఇంటి లో వున్నా అదనపు దుస్తులు కొండ య్య కు అందించి నారు అదే విధంగానిదా నాపురం నివాసి ఆర్య వైశ్య మిత్రులుకొత్త గుండ్ల నరసింహ రావు, ఆర్టీసీ సీనియర్ ఉద్యగి యూనియన్ నాయుకులు ఎమ్ ఆర్ సీ రావు, ఇంకా అనేక మంది ఉద్యోగఉపాధ్యాయ లు రైతు సోదర్లు కొండ య్య ఇంటి వద్ద కు చేర్చ గా వాటిని మధిర, ఎర్రుపాలెం గంపలగూడెం, బోనకల్ వీరుల్లా పాడు మైలవరం మండలాలు నుండి అనేక మంది పేద వారు , అనారోగ్య బాధితులు వలస కూలీ లు (గోత్తి కోయలు వారు )సంచార జీవనం సాగించే వారు నిరుద్యోగయువకులు వారికీ కావలిసిన వి కొండ య్య వారికీ అందిస్తున్నారు కొంతమంది బెడ్ రిటార్డెడ్ పేషెంట్ లుకు కొండ య్య స్వయంగా వెళ్లి వారి ఇంటి వద్ద కు వెళ్లి అందజేస్తున్నారు

# మండలంలో మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ పర్యటన

- ఫారెస్ట్ అధికారి నవీన్ కుటుంబానికి పరామర్శ
- అంజి చిత్రపటానికి నివాళులు



**కారేపల్లి,ఆగస్టు 16(విజన్ ఆంధ్ర) :** సింగరేణి మండలంలో మాజీ వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ పలు కుటుంబాలను ఆదివారం పరామర్శించారు.ముందుగా వెంకటీయా తండా వెళ్లి ఇటీవల ఫారెస్ట్ అధికారి బానోత్ నవీన్ కుటుంబాన్నీ సందర్శించి నవీన్ తండ్రి మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్ ను ఓదార్చారు.నవీన్ సతీమణి,పిల్లలతో కాసేపు మాట్లాడి మనోధైర్యం కల్పించారు.అనంతరం చిన్న కట్టుగూడెం గ్రామానికి చెందిన దిశ కమిటీ సభ్యుడు లకావత్ లక్ష్మణ్, జర్నలిస్ట్ రాము నాయనమ్మ ఇటీవల మృతి చెందారు.దశదిన కార్యక్రమానికి హాజరై అంజి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,సర్పంచ్ ధారావత్ మంగీలాల్,ఆడప పుల్లారావు,మాజీ సర్పంచ్ బానోత్ శంకర్,భగవాన్ దాస్,వాంకుడోత్ కృష్ణ, నాయకులు అజ్మీర వీరన్న, డాక్టర్ బాబులాల్,గోపాల్,గూగులోత్ నవీన్. యుగంధర్,రవి,బానోత్ చక్రం,మాజీ ఎంపిటిసి లాలు,బుచ్చిరాం,గ్రామ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ప్రతి సోమవారం ప్రజావాణి

- ఎంపీడీఓ కావ్య



**వేంసూర్ ఆగస్టు 16 (విజన్ ఆంధ్ర):** ప్రజా ఫిర్యాదుల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, స్పందనశీలతను పెంపొందించి, ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయుటకు "ప్రజావాణి" కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహించేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ ఉత్తర్వులను జి.ఓ.యం.ఎస్ నెం. 04 ప్లానింగ్ డిపార్ట్మెంట్ ద్వారా జారీ చేసింది.మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయము, వేంసూర్ నందు ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించాలని. వేంసూరు మండలంలోని అందరు మండల స్థాయి అధికారులు ఈ "ప్రజావాణి" కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వచ్చు ఆర్జీలను స్వీకరించి పరిష్కారము కొరకు తగు చర్యలు తీసుకుంటారని.ఇట్టి ప్రజావాణి కార్యక్రమానికి నోడల్ అధికారిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉంటారని .కావున వెంసూరు మండలంలోని ప్రజలు వారి సమస్యలు ఏమైనా ఉంటే ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయమునకు వచ్చి వారి సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని ఎంపీడీవో కావ్య కోరారు.

# బొంతు కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టా దయానంద్



**వేంసూర్ ఆగస్టు 16 ( విజన్ ఆంధ్ర) :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేంసూరు మండల పరిధిలోని జయలక్ష్మి పురం గ్రామం లో కాంగ్రెస్ నాయకులు బొంతు గిరి తండ్రి బొంతు వెంకటేశ్వర రావు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ గడిపర్తి శ్రీను, కాంతారెడ్డి, కరుణాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పరాకాష్టకు చేరిన గాంధీనగరం గురుకుల విద్యార్థుల ర్యాగింగ్

- టెన్త్ విద్యార్థులను చితక బాదిన ఇంటర్ విద్యార్థులు
- ప్రాణ భయంతో పరారైన విద్యార్థులు
- బస్వాపురం,రైల్వే స్టేషన్ లో తలదాచుకున్న విద్యార్థులు
- అడ్డువచ్చిన ఉపాధ్యాయుడికి దేహశుద్ధి
- గొడవపడొద్దన్న వంట మనిషి గెంటివేత









**కారేపల్లి,ఆగస్టు 16(విజన్ ఆంధ్ర) :** ఇంకోసారి మాతో పెట్టుకుంటే ఈపులు పగులుతాయి అంటూ సమావేశపరిచి మరి హెచ్చరిక ఇచ్చి టెన్త్ విద్యార్థులపై ఇంటర్ విద్యార్థులు దాడికి దిగడంతో ప్రాణ భయంతో హాస్టల్ నుంచి పారిపోయి రైల్వే స్టేషన్ సమీపంలో విద్యార్థులు తలదాచుకున్న సంఘటన సింగరేణి మండలంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని గాంధీనగరం గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు.అయితే వాలీబాల్,ఖోఖోలో ఇంటర్మీడియట్,కబడ్డీలలో పదవ తరగతి విద్యార్థులు గెలుపొందారు.స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు ఆగస్టు 15న ఉపాధ్యాయులు బహుమతులను ప్రదానం చేశారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులు కబడ్డీలో గెలుపొందిన ఆనందంతో సెలబ్రేషన్స్ చేసుకున్నారు.అదంతా చూసి తట్టుకోలేని ఇంటర్మీడియట్ విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులను అర్ధరాత్రి గదిలోకి తీసుకువెళ్లి ర్యాగింగ్ కు పాల్పడ్డారు.ఖోఖోలో మా సంగతి తెలిసింది కదా ఇంకోసారి మాతో పెట్టుకుంటే ఈపులు పగులుతాయని మీటింగ్ పెట్టి మరి ఇంటర్ విద్యార్థులు టెన్త్ విద్యార్థులకు హెచ్చరిక ఇచ్చారు. అంతేకాక మీరు జూనియర్లు మా మీదే మీరు తిరగబడతారా అని బట్టలు విప్పేసి కిందికి వెళ్ళండి అని చెప్పగా మేము ఎందుకు అలా చేయాలని ప్రశ్నించడంతో ఒక్కసారిగా పదవ తరగతి విద్యార్థులపై దాడికి దిగారు.భయాందోళనకు గురైన 10వ తరగతి విద్యార్థులు స్టడీ అవర్ లో ఉన్న నైట్ డ్యూటీ ఉపాధ్యాయుడికి సమాచారం ఇచ్చారు. అడ్డువచ్చిన సదరు ఉపాధ్యాయుడిని సైతం చితకబాదారు.ఆపమని వారించిన వంట మనిషిని సైతం గెంటేశారు.అంతటితో ఆగని ఇంటర్మీడియట్ విద్యార్థులు పదో తరగతి స్టూడెంట్స్ ని కళాశాల ప్రాంగణంలో పరిగెత్తిస్తూ దొరికిన వాడిని దొరికినట్లు చితక బాదారు.ప్రాణ భయంతో విద్యార్థులు రాత్రంతా రైల్వే స్టేషన్,సమీప అటవీ ప్రాంతంలో ఉన్న 10వ తరగతి విద్యార్థులు తల్లిదండ్రులకు ఫోన్ చేసి వివరించారు.తల్లిదండ్రుల విషయాన్ని ఉపాధ్యాయులకు తెలపడంతో రాత్రి విద్యార్థులను హాస్టల్కు తీసుకువచ్చారు.దీంతో అక్కడికి చేరుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.సమాచారం అందుకున్న కారేపల్లి పోలీసులు పాఠశాలకు చేరుకొని విచారణ చేపట్టి ఇరు వర్గాల విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ వ్యవహారం రాత్రి 10:30గం నుండి తెల్లవారుజామున 3 గంటల వరకు జరిగింది.బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న (కళాశాల )పాఠశాల ప్రిన్సిపల్ పై ఉన్నత అధికారులు దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.కాగా గతంలో సైతం ఇలాంటి సంఘటనలే జరిగినప్పటికీ యాజమాన్యంలో మార్పు ఏ మాత్రం కనిపించడం లేదని తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.ఈ ఘటనపై కళాశాల ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా సంఘటనపై పూర్తి విచారణ చేసి విచారణలో దోషులుగా నిర్ధారణ జరిగితే బాధ్యులైన విద్యార్థులకు టీసీ ఇచ్చి పంపిస్తామని తెలిపారు.

# ఆదివాసీ విద్యార్థుల చదువుకు దాతల చేయూత




**చర్ల ఆగస్ట్ 16 (విజన్ ఆంధ్ర):** పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత మహిళా సహప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు,చర్ల మండల కేంద్రానికి చెందిన ప్రముఖ బుక్‌స్టాల్ యజమాని స్వర్గీయ చిల్లంచర్ల విశ్వేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సతీమణి అనంతలక్ష్మి కుమారులు కోటేశ్వరరావు వెంకటసాయి కుమార్తె కటకం విజయలక్ష్మి స్థానిక కొమరంభీమ్ విద్యార్థి నిలయానికి రెండు క్వింటాళ్ల బియ్యం విద్యార్థులకు భోజనం మరియు పండ్లను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు, ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆశాలత మాట్లాడుతూ శుభకార్యాలు జన్మదిన వేడుకలు మరియు ప్రత్యేక సందర్భాలలో అనవసర ఆడంబరాలకు పోయి డబ్బు వృథా చేయకుండా సమాజసేవకు ముఖ్యంగా ఆదివాసీ విద్యార్థుల చదువులకు వెచ్చించడం శుభపరిణామమని కొనియాడారు. వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో మారుమూల కనీస సదుపాయాలు లేని గ్రామాల విద్యార్థులకు విద్య వైద్యం అందిస్తూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు, ఇక్కడి విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ఆటపాటలలోనూ రాణించడం అభినందనీయమన్నారు, విద్యార్థులు ఈ చక్కటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ సహ కార్యదర్శులు గోగికార్ రాంలక్ష్మణ్, సాగర్ ,సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు తోలెం రామకృష్ణ ,పూజారి కాంకేర్ మాజీ సర్పంచ్ మజ్జ శోభారాణి, శబరి బాలికా నిలయ కార్యదర్శి బందా స్వరూపరాణి, నిలయ ప్రముఖులు వరలక్ష్మి ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు